క్లుప్తంగా

18న కంటి వైద్యశిబిరం

దాచేపల్లి : నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 16వ తేదీన ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని ది మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు నాగెండ్ల సుమతీరత్నం బుధవారం తెలిపారు. శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త పర్యవేక్షణలో ది మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నామని, కంటి సమస్యతో బాధపడే వ్యక్తులు ఈ శిబిరంలో పాల్గొన్నాలని ఆమె కోరారు.

నగర పంచాయతీ కమిషనర్‌గా సత్యనారాయణ



దాచేపల్లి : నగర పంచాయతీ ఇన్‌చార్జి కమిషనర్(ఎఫ్ఏసీ)గా వేల్పూరి సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నగర పంచాయతీలో డిఈగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణను పూర్తి బాధ్యతలతో కమిషనర్‌గా ఉన్నతాధికారులు నియమించారు. ఇప్పటి వరకు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించిన అనిశెట్టి శ్రీవిద్య బదిలీపై కాకినాడకు వెళ్లారు. నగర పంచాయతీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ చెప్పారు. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణను చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌భాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యాలయం సిబ్బంది అభినందించారు.

అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే



దాచేపల్లి : అంగన్‌వాడీ కేంద్రాలకు 3 సంవత్సరాలు నిండిన పిల్లలను పంపించాలని సూపర్‌వైజర్ సీహెచ్ వరలక్ష్మీ అన్నారు. నడికుడి అంగన్‌వాడీ కేంద్రంలో జనభాగీ ధారీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రీ స్కూల్‌లోని మెటీరియల్‌ను ప్రదర్శించి చిన్నారులు, వారి తల్లిదండ్రులకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతపై మాట్లాడారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించడం ద్వారా చదువుకునేందుకు బాటలు వేస్తామని, చిన్నారులను ఇంటి దగ్గర ఉంచకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూపర్‌వైజర్ వరలక్ష్మీ చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ధనలక్ష్మీ, శివకుమారి, శ్రీలక్ష్మీ, మాణిక్యం పాల్గొన్నారు.


నేడే ప్రతిష్ట వార్షికోత్సవం

పిడుగురాళ్లరూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ శివారులోని అయ్యప్పనగర్‌లో వేంచేసియున్న అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట వార్షికోత్సవం వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు అంచూరి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తెల్లవారునే స్వామివారికి సుప్రభాత సేవ, మహాగణపతి హోమం, మహాన్యాసపూరిత నవవిధ అభిషేకములు, గీతా పారాయణం,మహారతి, సాయంత్రం అఖండ దీపారాధన, 7 గం టలకు దివ్య పడిపూజ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి

మాచవరం: జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సురేష్ తెలిపారు. మండలంలోని పిన్నెల్లి గ్రామంలో ఇంటింటికీ కుళాయి నిర్మాణానికి మంజూరైన రూ.1కోటి 63 లక్షలతో చేపట్టనున్న పనులను మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో ముందుగా ఎస్టీ కాలనీ నుంచి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పనులు త్వరగా పూర్తి చేసి గ్రామ ప్రజలకు మంచినీటి అవసరాలు తీర్చనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వెల్దుర్తి డిటీగా రాజశేఖర్‌నాయక్



వెల్దుర్తి: ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా రాజశేఖర్‌నాయక్ ఉద్యోగ బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఇప్పటి వరకు ఈపూరులో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన రాజశేఖర్ నాయక్ బదిలీ పై వెల్దుర్తికి రాగా ఇక్కడ పనిచేసిన డిటీ బ్రహ్మయ్య దాచేపల్లి తహసీల్దార్ కార్యాలయానికి బదిలీపై వెళ్ళారు. నూతనంగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ నాయక్‌ను వీఆర్‌ఓలు యలమంద, శ్రీనివాసరావు, వెంకట్రావు, సురేష్, రాజు, జానీబాషా, కోంద్రు శ్రీనివసరావు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

గురజాల : ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టేవిధంగా పాలన చేశామని నాలుగేళ్లలో ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరచిన ప్రతి పని పూర్తి చేసి ప్రజలకు అందించామని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. స్థానిక ఆర్అండ్‌బి బంగ్లాలో బుధవారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వం కాదని ..చేతల ప్రభుత్వమన్నారు. నారా చంద్రబాబునాయుడు మోసపూరితమైన మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని టీడీపీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. గత తొమ్మిదేళ్లలో ఇచ్చిన ఒక్క హామీని అన్నా చంద్రబాబునాయుడు నెరవేర్చారా అని ప్రశ్నించారు. గతంలో డ్వాక్రా రుణమాఫీ అన్నారు చేయలేకపోయారని గుర్తు చేశారు. కానీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో గురజాలలో అదేబాట కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకున్నామన్నారు. వాటిని ఆధారంగా ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 300 పడకల వైద్యశాల, మెడికల్ కళాశాల ఏర్పాటు, రెండు వేల కోట్ల నిధులతో నాగార్జునసాగర్ నుంచి మంచినీటి వాటర్ స్కీమ్ ద్వారా తాగునీరు అందిస్తామని హామీ నెరవేర్చామన్నారు. అదేవిధంగా గురజాల-దాచేపల్లి నగర పంచాయతీ చేస్తామని హామీ నెరవేర్చడం జరిగిందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని అందించడం జరిగిందన్నారు. పిడుగురాళ్లబై పాస్ ఏర్పాటుతో పాటు జానపాడు రైల్వే బ్రిడ్జిని ఏర్పాటుకు టెండర్‌లు కూడా వచ్చాయన్నారు. వంద శాతం ఇచ్చిన హామీలను నెరవేర్చామని గర్వంగా చేబుతున్నామని ప్రజలు అన్ని విషయాలను గమనిస్తారన్నారు. టీడీపీ నాయకులకు కేవలం ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలోనే మ్యానిఫెస్టోలు గుర్తుకు వస్తాయన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పథకాలు, కర్ణాటకలో అక్కడక్కడ గెలిచిన వారి మ్యానిఫెస్టోలు కాపీ చేసి నూతన మ్యానిఫెస్టోను ప్రవేశపెట్టారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను నారా లోకేషకే నమ్మబుద్ది కాలేదన్నారు. అమలు కానీ హామీలు టీడీపీ ప్రవేశపెడుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ, ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, వైస్ చైర్ పర్సన్ మన్నెం కన్యాకుమారి ప్రసాద్, తదితరులున్నారు.

జగనన్న విద్యా కానుక పంపిణీ



దాచేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జగనన్న విద్యాకానుక కిట్లు అందిస్తున్న నేతలు



రసూల్ పేటలోని పాఠశాలలో జగనన్న విద్యా కానుకను అందజేస్తునన కౌన్సిలర్ అజ్మీర శారద



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న నేతలు

దాచేపల్లి : విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాసటగా నిలుస్తున్నారని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య అన్నారు. దాచేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుబ్బమ్మ సాంబయ్య మాట్లాడుతూ..నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు సుందరంగా ఆధునికీకరణ చేశారని, విద్యార్థులు చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పించారని చెప్పారు. జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులందరూ పట్టుదలతో చదువుకుని ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని, కలలను సాకారం చేసుకునేందుకు కష్టపడి చదవాలన్నారు. పదవ తరగతిలో జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు రూ.20 వేలు బహుమతిగా ఇస్తామని నేతలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మునగా పున్నారావు, పార్టీ పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ, వైస్ చైర్మన్ షేక్ ఖాదర్‌భాషా, కౌన్సిలర్ నాగుబండి గురువులు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు యర్రంశెట్టి సైదారావు, బుగ్గల జానీ, పార్టీ మండల మాజీ కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, నాయకులు కుందురు తిరుపతిరెడ్డి, కనమర్లపూడి గోపి, పానాది వెంకటనారాయణ, బొమ్మనబోయిన మహేష్, ఐనాల శ్రీరాములు, కొత్వాల్ సైదా, ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపటమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని అజ్మీర శారద అన్నారు. పట్టణంలోని రసూల్‌పేటలోని ప్రాథమిక పాఠశాలలో జగనన్న విద్యా కానుకను అందజేసే కార్యక్రమాన్ని ఆమె పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థుల భవిష్యత్ బాగుండాలని ఆలోచించే ఏకైక నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. అలాగే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించి అందరికి నేరుగా అందాలనే లక్ష్యంతోనే పని చేస్తున్నారని ఆమె అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సత్యనారాయణ, మంజులా, మేరీ తదితరులు ఉన్నారు. ఆతుకూరి శ్రీధర్, కోడూరి ప్రసాద్‌లు ముఖ్యఅతిథిగా హాజరై మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎల్ఈలో జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల రూరల్: నూతన విద్యా సంవత్సరానికి జగనన్న విద్యా కానుక పంపిణీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొప్పునూరు గ్రామంలో జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ నోముల కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ చదువు కోసం ఎన్నో కోట్లు ఖర్చు చేస్తున్నారని అందరూ ఆరోగ్యంగా ఉండాలని జగనన్న గోరు ముద్ద ద్వారా షడ్రుచులతో భోజనం పెడుతున్నారని విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వైస్ చైర్మన్ (వైస్ సర్పంచ్) శ్రీనివాసరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ గుర్తింపు అంకాలు, కమిటీ సభ్యులు, హెచ్ఎం ఐవి నాగమణి, ఉపాధ్యాయులు పాల్‌రాజు, శ్రీను నాయక్, శ్రీనివాసరావు, రామ్మోహన్, యాకోబు, ప్రసాద్, గ్రామ పెద్దలు, హనిమిరెడ్డి, బుడ్డారెడ్డి, జున్నా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ కల్యాణ మండపానికి శంకుస్థాపన



వైఎస్సార్ కల్యాణ మండపానికి శంకుస్థాపన చేస్తున్న గ్రామస్తులు, గ్రామ పెద్దలు

పిడుగురాళ్లరూరల్: మండలంలోని కరాలపాడు గ్రామంలో వైఎస్సార్ కల్యాణ మండపానికి శంకుస్థాపన మహోత్సవం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గురజాల శాసన సభ్యులు కాసు మహేస్‌రెడ్డి, గ్రామస్తుల సహాయ, సహకారాలతో ఈ కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేస్తున్నారు. సుమారు రూ. 3 కోట్ల వ్యయంతో నీలంపాటి అమ్మవారి దేవాలయం ఎదురుగా, సచివాలయం పక్కన ఈ కల్యాణ మండపం నిర్మాణం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, సర్పంచ్ చల్లా శివారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చింతా సుబ్బారెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, మద్దసాని రమణారెడిడ, బిల్లా, నామాల ప్రసాద్‌రెడ్డి, ఇల్లూరి వెంకటరామిరెడ్డి, కాపర్తి వెంకటేశ్వర్లు, ముడేల గురవారెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, దేవరపల్లి హనిమిరెడ్డి, చల్లా అయ్యప్పరెడ్డి, ఇల్లూరి పుల్లారెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక పూర్తిస్థాయిలో అందించాం

ఎంఈఓ ఒంగోలు రాజు



పిడుగురాళ్ల: ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభించిన రోజు నుంచే సీఎం జగనన్న విద్యా కానుక పూర్తిస్థాయిలో అందించడం జరిగిందని ఎంఈఓ ఒంగోలు రాజు బుధవారం విద్యా వనరుల కేంద్రంలో తెలియజేశారు. పట్టణం, మండలంలోని 63 ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న విద్యా కానుక ద్వారా అందించే పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, యూనిఫాం, బెల్ట్, షూస్, సాక్స్, నోట్ పుస్తకాలు, వర్క్ పుస్తకాలు వంటివి పూర్తిస్థాయిలో అందించడం జరిగిందన్నారు. ఈ 63 ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు 10,544 బ్యాగులు, యూనిఫాం 10,544 జతలు, బెల్టులు 7369, షూస్ 10,531, సాక్స్‌లు 21062, ఫెస్టోరియల్ డిక్షనరీలు 750, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు 1202, టెక్స్ట్ బుక్స్ 65 వేలు, వర్క్‌బుక్స్ 25 వేలు, నోట్ పుస్తకాలు అందించటం జరిగిందని ఎంఈవో తెలియజేశారు. అలాగే పిడుగురాళ్ల పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి హైస్కూల్‌లో స్టాక్ పాయింట్‌ను ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులకు అందించటంతోపాటు చుట్టు పక్కల పాఠశాలలకు పంపించటం జరిగిందన్నారు. ఆయా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులకు జగనన్న కానుకకు సంబంధించి కిట్‌లను అందించటం జరిగిందని ఆయా పాఠశాల హెచ్ఎంల ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్‌లను పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు.

రక్తదానం సాటి మనిషి ప్రాణాన్ని నిలబెడుతుంది



రక్తదానం చేస్తున్న నామ్స్ ప్రాజెక్టు టీమ్ లీడర్ శ్రీనివాసరావు, స్థానికులు

పిడుగురాళ్లరూరల్: రక్తదానం సాటి మనిషి ప్రాణాన్ని నిలబెడుతుంది నామ్స్ ఎక్స్‌ప్రెస్ హైవే లిమిటెడ్ ప్రాజెక్టు టీమ్ లీడర్ శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా మండలంలోని తుమ్మల చెరువు టోల్‌ప్లాజా వద్ద నామ్స్ ఎక్స్‌ప్రెస్‌హైవే లిమిటెడ్, క్యూట్స్ రూట్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం అన్ని దానాల్లో కల్లా గొప్పదని, ఆపదలో ఉన్న వారిని కాపాడిన వారు అవుతారని అన్నారు. ఈ రక్త దాన శిబిరంలో 51 మంది నామ్స్ సిబ్బంది రక్తదానం చేయడం జరిగిందన్నారు. డాక్టర్ అంజిరెడ్డి మల్టిస్పెషాలిటీ హాస్పటల్ వారు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించి పలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు హెడ్ దామోదర్‌రెడ్డి, ప్రాజెక్టు ఇంజనీర్ ప్రసాద్, హెచ్ఆర్ మలేష్, ముకేష్, రాము, నాగార్జున, ప్రవీణ్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

62 మంది రక్తదానం

గురజాల : ప్రపంచ రక్తదానం దినోత్సవాన్ని పురస్కరించుకుని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వైద్యురాలు లక్ష్మీ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం 62 మంది రక్త దానం ఇచ్చినట్లు తెలిపారు. రక్తదానం, ప్లాస్మా దానం చేయడం మంచి ఆరోగ్యానికి నాంధి అన్నారు. కార్యక్రమంలో విజయ బ్లడ్ బ్యాంక్ వారు, స్మైల్ ఫౌండేషన్, వారు తదితరులున్నారు.

ముస్లింల అభ్యున్నతి వైఎస్సార్ సీపీతోనే సాధ్యం

గురజాల : ముస్లింల అభ్యున్నతి వైఎస్సార్ సీపీతోనే సాధ్యమవుతుందని నగర పంచాయతీ వైస్ చైర్ పర్సన్ షేక్ బడేజానీ అన్నారు. స్థానిక చిన్న మసీద్‌లో బుధవారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల నుంచి మైనార్టీల శ్రేయస్సుకు ఎంతో కృషి చేశారన్నారు. ముస్లింలకు ఎక్కడా లేని విదంగా ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అన్నారు. అమ్మ ఒడి , విదేశి విద్యా వంటి పథకాలు ముస్లింలకు ఎంతగానో దోహదపడ్డాయన్నారు. మసీదులు అభివృద్ధితో పాటు మరమ్మతులు కబ్రస్తాన్‌కు ప్రత్యేక నిధులు మంజూరు చేయడం వంటి ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మసీదులో ఉండే వారికి జీతాలు ఇవ్వడం మంచి నిర్ణయమన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబునాయుడు ముస్లింలకు చేసింది ఏమి లేదన్నారు. కార్యక్రమంలో మైనార్టీ మండల నాయకుడు షేక్ నాగులుమీరా (నాగులుమేస్త్రీ), షేక్ మీర్సా, నాగులు, ముస్లిం పెద్దలు తదితరులున్నారు.

31లోపు వడ్డీ లేకుండా పన్ను మినహాయింపు

మున్సిపల్ కమిషనర్ రమణబాబు



మాచర్ల: పట్టణంలోని ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలాల పై పన్నులు తప్పనిసరిగా ఈ నెల 30వ తేదీలోపు చెల్లించి రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు అన్నారు. బుధవారం కార్యాలయంలో విలేకరులతో మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఆస్తి పన్ను చెల్లింపుకు ఎటువంటి వడ్డీ చెల్లింపు లేకుండా రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. పాత బకాయిలు ఈ ఏడాది వరకు ఉన్న బకాయిలను చెల్లించి రాయితీ పొందే అవకాశముందన్నారు. ఈ విషయాన్ని గమనించి ప్రతి ఒక్కరూ మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

షాపుల నిర్వహణకు 17న వేలంపాట

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని కొండపైన వేంచేసిన శ్రీ రామలింగేశ్వరస్వామి వారి తొలి ఏకాదశి తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని కొండపైన కొబ్బరికాయలు, కొబ్బరి చిప్పలు, ప్రసాదములు, వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ అమ్ముకునేందుకు ఈనెల 17వ తేదీన వేలంపాట నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వాహక అధికారి కె.హనుమంతరావు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ధరావత్తు చెల్లించాలని, ఈ వేలంపాట పట్టణంలోని ప్రసన్న రామలింగేశ్వర, కోదండ రామస్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేలంలో పాట దక్కించుకున్న వారు ఈ నెల 29వ తేదీ తిరునాళ్ల రోజు మాత్రమే విక్రయించుకునేందుకు వీలుంటుందని తెలిపారు.

స్వమిత్వా యోజన పథకంతో గ్రామాల అభివృద్ధి

- మర్రిపాలెంలో గ్రామసభ
- రీసర్వే తుది జాబితా ప్రకటన వెల్లడి
- త్వరలో స్వమిత్వా ప్రాపర్టీ కార్డు జారీ



మర్రిపాలెంలో స్వమిత్వా గ్రామసభలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

యడ్లపాడు: స్వమిత్వా యోజన పథకంలో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతాయని జిల్లా పంచాయతీ అధికారి కె.భాస్కర్‌రెడ్డి చెప్పారు. మండలంలోని మర్రిపాలెం గ్రామంలో రెవెన్యూ, సర్వే, మండల పరిషత్ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభను నిర్వహించారు. వైఎస్సార్ జగనన్న భూ హక్కు- భూ రక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామకంఠం నివాసాలపై నిర్వహించిన రీసర్వే వివరాలను గ్రామస్తుల మధ్య చదివి వినిపించారు. గ్రామంలోని నివసాలు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలైన రోడ్లు, కాల్వలు, ఇతర కార్యాలయాలు వంటి వాటి వివరాలను తెలియజేస్తూ జాబితాను ప్రకటించారు. ఇందుకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలంటూ గ్రామస్తులకు గతంలో 13 నోటిఫికేషన్లు అధికారులు పంపిణీ చేశారు. వీటిపై ఎలాంటి అభ్యంతరాలు రాలేదంటూ అధికారులు వెల్లడించారు. గ్రామ పరిధిలో మొత్తం పీపీఆర్ (ప్రాపర్టీ పార్శెల్ నంబర్ మ్యాప్) 225 ఉన్నాయన్నారు. వీటిలో ప్రైవేటు వ్యక్తులకు చెందిన నివాసాలు, ఖాళీస్థలాలు 180 ఉన్నాయని, రోడ్లు, కాల్వలు, ప్రభుత్వ భవనాల వంటివి 45 ఉన్నట్లు నిర్ధారించినట్లు సభలో చదివి వినిపించారు. అన్ని సక్రమంగా ఉన్నాయంటూ గ్రామస్తులు అంగీకరించారని, తుది నివేదిక ఆర్ఓఆర్ (జేకే6)ను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. త్వరలోనే అన్ని నివాసాలు, ఖాళీస్థలాలకు సంబంధించి స్వమిత్వా ప్రాపర్టీకార్డులు వస్తాయన్నారు. సరైన డాక్యుమెంట్లు లేని కారణంగా తమ సొంతిళ్లపై బ్యాంకుల్లో ఆర్థిక లావాదేవీలు జరపలేకపోతున్న వారికి ఈ కార్డులతో ఆ సమస్యను తీర్చాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. కాబట్టి పథకాన్ని ప్రభుత్వం ఎంతో పటిష్టంగా అమలు చేస్తున్న విషయాన్ని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దంటూ సరళ, ఎంపీటీసీలు సొసైటీ చైర్మన్ పూర్ణయ్య, స్వమిత్వా పల్నాడు జిల్లా నోడల్ అధికారి కె.గిరిధర్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ శ్యామలత, ఈవోపీఆర్‌డీ బృందావనం వరూధిని, గ్రామస్తులు పాల్గొన్నారు.

యంత్ర పరికరాలు సద్వినియోగం చేసుకోండి

వినుకొండ(నూజెండ్ల): వైఎస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా అందజేసిన యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకునేలా రైతులను చైతన్యపరచాలని మండల వ్యవసాయ అధికారిణి షేక్ సుగుణాబేగం తెలిపారు. మండల కేంద్రమైన నూజెండ్ల రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యంత్ర సేవా పథకం కింద రైతు భరోసా కేంద్రాలకు ఇచ్చిన పరికరాలు, అద్దెకు ఇచ్చిన వ్యవసాయ పరికరాల వివరాలను కస్టమ్ హైరింగ్ సెంటర్ యాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. మండలంలోని అన్ని ఆర్‌బీకేల పరిధిలో 941 మట్టి నమూనాలు సేకరించి సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌కి పంపుతున్నామన్నారు. ఖరీఫ్ సాగుకు మండలంలోని 15 ఆర్‌బీకేల్లో 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసేందుకు జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్.ఎలీషా, సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి పరీక్షలు చేసినపంటల ఫలితాలెక్కువ



యడ్లపాడు: ఖరీఫ్ సీజన్‌లో మట్టి పరీక్షల ఆధారంగా పంటల్ని ఎంపిక చేసి సాగుకు ఉపక్రమిస్తే సాగు రైతులకు మంచి దిగుబడులు వస్తా యని మండల వ్యవసాయ అధికారి సీహెచ్ సరిత చెప్పారు. మండల కేంద్రమైన యడ్లపాడు -1 రైతు భరోసా కేంద్రంలో బుధవారం గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు మట్టినమూనాల సేకరణపై అవగాహన కల్పించారు. మట్టి పరీక్షల సమాచారం అందించేందుకు ప్రత్యేకించి రూపొందించిన ఎస్‌హెచ్‌సీ (సాయిల్ హెల్త్ కార్డ్)ను ఉపయోగించాలన్నారు. ఈ యాప్‌లో రైతు ఫోన్ నంబర్ అనుసంధానం చేసి ముందుగానే రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. అనంతరం పొలం వద్దకు వెళ్లి ఎకరం విస్తీర్ణంలో 'వి' ఆకారంలో 8 నుంచి 10 గుంటల్ని తీసి వాటిలో పక్కపొరల్లోని మట్టిని సేకరించాలన్నారు. వీటిని చతురస్ర ఆకారంలో పరిచి నాలుగు భాగాలుగా విభజించి అందులో ఎదురెదురుగా ఉన్న రెండింటిలోని మట్టిని మాత్రమే సేకరించాలన్నారు. ఇలా 500 గ్రాముల మట్టిని తీసుకుని వాటిని జిల్లా కేంద్రంలోని నరసరావుపేట ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందన్నారు. పదిరోజుల్లోగా పరీక్షా ఫలితా వివరాలు సదరు రైతు యాప్‌లో నమోదు చేసిన సెల్‌కు సమాచారం వస్తుందన్నారు. మండలంలోని రైతులందరూ మట్టి పరీక్షల సేవలను గ్రామ ఆర్‌బీకేల్లోని సహాయకుల ద్వారా పొందాలని తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయిలో సహాయకులను తీసుకెళ్లి మట్టి నమూనాల సేకరణ విధానం చేసి చూపించారు.

వారు ఈకేవైసీలు చేయించాలి...

పీఎం కిసాన్ 13వ విడత నగదు అర్హత జాబితాలో ఉండి ఈకేవైసీ చేయించుకోని మండలం పరిధి లో రైతులు 529 మంది ఉన్నారని తెలిపారు. వీరంతా వెంటనే తమ గ్రామంలోని ఆర్‌బీకేలకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.

అంటువ్యాధుల నమోదు పరిశీలన

నరసరావుపేట: జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి.శోభారాణి బుధవారం పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ సాయి తిరుమల, మదర్ తెరిస్సా, చెరుకూరి హాస్పిటళ్ల అంటువ్యాధులైన మలేరియా, డెంగ్యూ, ట్యూబరుకు లోసిస్, మైక్రో మొలాసిస్, హ్యూమన్ రేబిస్, టైఫాయిడ్, చికెన్ గునియాలు ఐహెచ్ఐపీ పోర్టల్‌లో నమోదు కార్యక్రమం, రికార్డుల మెయింటినెన్స్‌లను పరిశీలించారు.

జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం వాయిదా

మాచర్ల: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం నిర్వహించాల్సిన జగనన్న ఆణిముత్యాల కార్యక్రమాన్ని ఈ నెల 16కు వాయిదా వేసినట్లు ఎంఈఓ వేముల నాగయ్య బుధవారం తెలిపారు. షెడ్యూలు ప్రకారం 10వ తరగతి విద్యార్థులకు నియోజక వర్గ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనివార్య కారణాల వల్ల వాయిదా వేసి ఈ నెల 16న నిర్వహించడం జరుగుతుందని, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరవుతారన్నారు.

21న అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూ

విజయపురిసౌత్: స్థానిక ఏపీఆర్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్-1, ఫిజిక్స్-1 అతిధి అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వైఎస్ఎస్ చౌదరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత పోస్టు కోసం పోస్ట్ గ్రాడ్యూయేషన్‌లో 55 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని, పీహెచ్‌డీ, యూజీసీ నెట్, సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ఇంగ్లీషు మీడియంలో బోధన చేయగలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు ఒర్జినల్ సర్టిఫెకెట్లతో ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. మరిన్నీ వివరాల కోసం : 7036318863 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

రెంటచింతల-1 వీఆర్వోగా విఘ్నేశ్వరరావు

రెంటచింతల: మండలంలోని రెంటచింతల-1 వీఆర్వోగా వి.విఘ్నేశ్వరరావు ఉద్యోగ బాధ్యతలను చేపట్టినట్లు తహసీల్దార్ కట్టేకోట పుల్లారావు సోమవారం తెలిపారు. రెంటచింతల-1 వీఆర్వోగా వి.విఘ్నేశ్వరరావుతో పాటు పాలువాయిగేటు గ్రామ వీఆర్వోగా పి.జానయ్య, మంచికల్లు గ్రామ వీఆర్వోగా బి.మల్లికార్జున రెడ్డిలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఉత్తర్వులను జారీ చేశారన్నారు. ఇప్పటి వరకు పాలువాయిగేటు వీఆర్వోగా పని చేసిన మొగల్‌అస్మాను గురజాల మండలం పులిపాడు-1, రెంటచింతల-1 వీఆర్వోగా విధులు నిర్వహించిన పి.ప్రవీణను మాచర్లకు బదిలీ కాగ మంచికల్లుకు ఇన్‌చార్జి వీఆర్వోగా కె.బాలయ్య వ్యవహరించారన్నారు.